This Question Paper contains 4 Printed Pages.

**01T(A)**

# TELUGU, Paper-I

*(First language)*

**Parts A and B**

**Time : 2 hours 45 min.]** **[Maximum Marks : 40**

**సూచనలు:**

(1) ఈ ప్రశ్నపత్రంలో **Part-A, Part-B** విభాగాలుంటాయి.

(2) **Part-A** రెండు సెక్షన్‌లుగా ఉంటుంది. **Part-A** కు సమాధాన పత్రంలో **Part-B** కు ప్రశ్నపత్రంలోనే సమాధానాలు రాయాలి.

(3) అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయాలి. వ్యాసరూప ప్రశ్నలకు మాత్రమే అంతర్గత ఎంపిక (Internal choice) ఉంటుంది.

(4) మొదటి **15** ని॥ ప్రశ్నపత్రం చదవడానికి, మిగిలిన **2.30** ని॥ సమాధానాలు రాయడానికి కేటాయించాలి.

---

## Part - A

***Time : 2 Hours*** ***Marks : 30***

**I. అవగాహన – ప్రతిస్పందన** (12 మార్కులు)

**(అ) 1.** క్రింది పద్యాలలో **ఒకదానికి** ప్రతిపదార్థం రాయండి. **1×4=4**

"ఆ యేమీ? యొక రాణివాసమును బణ్యావాసమున్ దెచ్చినా
వా? యే హైందవుఁడైన నీ గతి మర్యాదన్ బ్రవర్తించునే?
మా యాజ్ఞన్ గమనింపవో? జయా మదోన్మాదంబునన్ రేఁగి, నీ
యాయుస్సూత్రములీవ త్రుంచుకొనెదో? యౌద్ధత్యమోర్వన్‌జుమీ."

**లేదా**

తన చూ పంబుధి మీఁదఁ జాచి శ్రవణద్వంద్వంబు రిక్కించి, వం
చిన చంచద్భుజముల్ సముత్కట కటీ సీమంబులన్ బూన్చి, తోఁ
క నభోవీథికిఁ బెంచి యఱ్ఱములిటియంగాఁ బెట్టి బిట్టాది, గ్ర
క్కున నక్కొండ యడంగఁ ద్రొక్కి పయికిం గుప్పించి లంఘించుచోన్.

(ఆ) 2. ఈ క్రింది పద్యాలలో **ఒకదానిని** పాదభంగం లేకుండా పూరించి. భావాన్ని రాయండి. **1×4=4**

తన దేశంబు స్వభాష నైజమతమున్ ..........................

....................................................................................

....................................................................................

.............................................. దేవా! భక్త చింతామణీ!

**లేదా**

పడిగొని తేకులుప్పుతిల వాలిన ............................................

....................................................................................

....................................................................................

....................................................... నిండు వెన్నెలన్.

(ఇ) క్రింది గద్యమును చదివి ప్రశ్నలకు జవాబులు రాయండి. **4×1=4**

"బాబూ! ఇది వేప చెట్టు. సహజంగా 'వేప చెట్టు' అని చెవిని పడడంతో 'చేదు' అన్న భావన మనసులో మెదులుతుంది. అయితే ఆ వేపచెట్టును ఆశ్రయిస్తే – నీడనిస్తుంది. దినమూ ఓ కాయ నమిలి మింగగలిగితే దీర్ఘవ్యాధుల్నే నయం చేస్తుంది. పంటి పుల్లగా నోటి జబ్బుల్ని పోగొడుతుంది. అలాగే బాబూ! "అడుక్క తినేవాళ్ళు అని" పట్టించుకోకుంటే ఆ బతుక్కే అంకితమైపోయి అనామకులై పోతారు. ఒక విధంగా చెప్పాలంటే వాళ్ళు కొడిగట్టిన దీపాలు. కాసంత సానుభూతి, ఓపికను రంగరించి, కొడినలా తట్టేసి తగినంత చమురుపోసి వత్తిని ఎగదోస్తే – అవి గోరంత దీపాలే కావచ్చు. ఏనాటికో ఒకనాటికి అవి కొండంత – వెలుగునిస్తాయి."

**ప్రశ్నలు:**

3. వేపచెట్టు పేరు వినగానే మదిలో ఏ భావన మెదులుతుంది?

4. నోటి జబ్బులను పోగొట్టే లక్షణం దేనికి ఉంది?

5. దీర్ఘ వ్యాధుల్ని నయం చేసే గుణం దేనికి కలదు?

6. పై పేరా ఆధారంగా ఒక ప్రశ్న తయారు చేయండి.

## II. వ్యక్తీకరణ – సృజనాత్మకత (18 మార్కులు)

**(ఈ)** క్రింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాల్లో సమాధానాలు రాయండి. **4× 2=8**

7. స్త్రీలను గౌరవించాలనే ఉదాత్త సందేశాన్నిచ్చిన "మాతృభావన" పాఠ్యభాగ "కవి పరిచయం" రాయండి.

8. సమాచార సాధనమైన "లేఖ" ను గురించి వివరించండి.

9. పరుల ధనాన్ని ఆశించి చేసే పనులుగా ధూర్జటి కవి వేటిని పేర్కొన్నాడు?

10. ఏ యే రాజవంశాలు అమరావతిని అభివృద్ధిపరచాయో తెల్పండి.

**(ఉ)** క్రింది ప్రశ్నలకు పది లేక పన్నెండు వాక్యాల్లో సమాధానాలు రాయండి. **2× 5=10**

11. "ప్రకృతి ఒడిని పాఠశాలగా చేసుకొని మానవుడు కళాభిరుచిని పెంపొందించుకున్నాడనే" కవి అభిప్రాయాల్ని సమర్థించండి.

**(లేదా)**

"కోపం మంచి చెడులను గ్రహించే జ్ఞానాన్ని నశింపచేస్తుంది."
– భిక్ష పాఠ్యభాగం ఆధారంగా నిరూపించండి.

12. హిరణ్యకుడు అడవులపాలు కావటానికి లోభమే ప్రధాన కారణమని తెల్పిన మంథరుని మాటలను సమర్థించండి.

(లేదా)

"మహిళావరణం" పుస్తక రూపకల్పనలో రచయిత్రులు పడిన శ్రమను, పొందిన అనుభవాలను తెల్పండి.

This Question Paper contains 4 Printed Pages.

**01T(B)**

# TELUGU, Paper-I

*(First language)*

**Parts A and B**

**Time : 2 hours 45 min.]** **[Maximum Marks : 40**

**సూచనలు:**

1. ఇచ్చిన ప్రశ్నలకు తగిన జవాబులను సూచించు అక్షరాన్ని బ్రాకెట్లలో గుర్తించండి.
2. **Part - B** కి సంబంధించిన సమాధానాలు ఈ ప్రశ్నాపత్రంలోనే రాసి, **Part - A** సమాధాన పత్రానికి జతచేసి ఇవ్వవలెను

---

## Part - B

***Time : 30 minutes*** ***Marks : 10***

**III. భాషాంశాలు (పదజాలం – వ్యాకరణాంశాలు)**

**క్రింద ఇవ్వబడిన ప్రశ్నలకు సరియైన సమాధానాలు గుర్తించి,** **20×½=10**
**వాటికెదురుగా ఉన్న బ్రాకెట్లలో ఆ జవాబును సూచించే అక్షరాన్ని రాయండి.**

1. జననికి, జన్మభూమికి, గౌరవమివ్వడం ఉత్తముల లక్షణం. [ ]

   (గీత గీచిన పదానికి సరియైన అర్థాన్ని గుర్తించుము.)

   (A) చెల్లి (B) తల్లి

   (C) నల్లి (D) పల్లి

2. వితరణ గుణం కలవారు త్యాగమూర్తులుగా పేరొందుతారు. [ ]

   (గీత గీచిన పదానికి సరియైన అర్థాన్ని గుర్తించుము.)

   (A) దానం (B) స్వార్థం

   (C) కోపం (D) లోభం



P.T.O.

3. ఒకనాటికీ, నేటికీ ఎన్నో విషయాలలో <u>అంతరం</u> ఉంది. [ ]
(గీత గీచిన పదానికి పర్యాయపదాలను గుర్తించండి.)
(A) పోలిక, సమానం (B) న్యాయం, ధర్మం
(C) నీతి, నిజాయితీ (D) భేదము, తేడా

4. <u>వెన్నెల</u> పిండారబోసినట్లుండటం శరత్కాలపు లక్షణం. [ ]
(గీత గీచిన పదానికి పర్యాయపదాలు గుర్తించుము.)
(A) కౌముది, జ్యోత్స్న (B) చీకటి, తమస్సు
(C) కోరిక, కాంక్ష (D) నిశి, నుసి

5. ఏ <u>వయస్సు</u>లో చేయవలసిన దానిని, ఆ సమయంలో చేయకున్నచో జీవితము నరకంతో <u>సమానం</u> కాగలదు. [ ]
(గీత గీచిన పదాలకు సంబంధించిన నానార్థ పదాన్ని గుర్తించుము.)
(A) ప్రాయము (B) కాయము
(C) కార్యము (D) ఆదాయము

6. రావణుని ఎదిరించిన జటాయువు తన <u>పక్షము</u>నకు గాయమై <u>పక్షము</u> రోజులపాటు వేదన అనుభవించింది. [ ]
(గీత గీచిన పదానికి నానార్థములు గుర్తించుము.)
(A) శరీరం, పాదం (B) కాలు, ముక్కు
(C) రెక్క, 15 రోజులు (D) పాదము, నెల రోజులు

7. "స్వభావం చేతనే ఐశ్వర్యం గలవాడు" అను వ్యుత్పత్త్యర్థము గల్గిన పదమును గుర్తించుము. [ ]
(A) భాగ్యశాలి (B) సంపన్నుడు
(C) ధనికుడు (D) ఈశ్వరుడు

8. భవాని ఒక పెద్ద ముత్తైదువ రూపంలో వచ్చి వ్యాసుణ్ణి మందలించింది. [ ]
(గీత గీచిన పదానికి సరైన వ్యుత్పత్త్యర్థాన్ని గుర్తించుము.)
(A) ఇంద్రుని భార్య (B) భవుని భార్య
(C) విష్ణువు భార్య (D) సూర్యుని భార్య

9. రాజులు యుద్ధములందు ఏనుగులను ఎక్కువగా ఉపయోగించేవారు. [ ]
(గీత గీచిన పదానికి వికృతి రూపం గుర్తించండి.)
(A) ఏడు (B) రోజు
(C) ఱేడు (D) రాట్టు

10. విద్యార్థులు ఎల్లవేళలా చదువుపై దృష్టిని తిరముగా ఉంచుకోవాలి. [ ]
(గీత గీచిన పదానికి ప్రకృతి రూపాన్ని గుర్తించండి.)
(A) తీరము (B) స్థిరము
(C) దూరము (D) భారము

11. శ్రీరాముడు పిత్రాజ్ఞను పాలించి అడవులకు వెళ్ళాడు. [ ]
(గీత గీచిన పదాన్ని విడదీయగా ఏర్పడే రూపాన్ని గుర్తించండి.)
(A) పిత్ర + ఆజ్ఞ (B) పితర + అజ్ఞ
(C) పితృ + అజ్ఞ (D) పిత్రా + అజ్ఞ

12. శబరి శ్రీరామునికి పరమ భక్తురాలు. [ ]
(గీత గీచిన పదం ఏ సంధికి ఉదాహరణమో గుర్తించండి.)
(A) టుగాగమ సంధి (B) రుగాగమ సంధి
(C) లులనల సంధి (D) నుగాగమ సంధి

13. "రామా! నీ పదాబ్జములు కడిగే భాగ్యం నాకు కల్పించు" అని గుహుడు ప్రార్థించాడు. [ ]
(గీత గీచిన పదము ఏ సమాసానికి చెందుతుందో గుర్తించుము.)
(A) ఉపమాన ఉత్తరపద కర్మధారయం (B) బహువ్రీహి
(C) ద్వంద్వము (D) ద్విగువు

14. "సత్యదూరములైన మాటలను నమ్మకండి" అని పెద్దలు చెప్పారు. [ ]
(గీత గీచిన పదానికి సరియైన విగ్రహ వాక్యాన్ని గుర్తించండి.)
(A) సత్యము కొఱకు దూరము (B) సత్యము చేత దూరము
(C) సత్యమునకు దూరము (D) సత్యము వలన దూరము

15. నీరము తప్తలోహమున నిల్చి యనామకమై నశించు, నా – ఏ పద్యపాదమో గుర్తించండి. [ ]
(A) చంపకమాల (B) మత్తేభము
(C) ఉత్పలమాల (D) శార్దూలము

16. వరుసగా ఆరు ఇంద్రగణాలు, రెండు సూర్యగణాలు ఏ పద్యంలో వస్తాయో గుర్తించండి. [ ]
(A) కందము (B) సీసము
(C) ఆటవెలది (D) తేటగీతి

17. పద్యపాదంలో మొదటి అక్షరాన్ని ఏమని పిలుస్తారో గుర్తించండి. [ ]
(A) యతి (B) ప్రాస
(C) గణము (D) ప్రాసయతి

18. "హల్లుల జంట తాత్పర్యభేదంతో పక్కపక్కనే రావటం" – ఏ అలంకార లక్షణమో గుర్తించండి. [ ]
(A) ముక్తపదగ్రస్తం (B) యమకం
(C) లాటానుప్రాస (D) అంత్యానుప్రాస

19. "నీ కరుణా కటాక్ష వీక్షణములకై నిరీక్షించుచున్నావమ" – ఇందులోని అలంకారాన్ని గుర్తించండి. [ ]
(A) అంత్యానుప్రాస (B) వృత్త్యనుప్రాస
(C) యమకం (D) ముక్తపదగ్రస్తం

20. ఉపమాలంకారానికి సరియైన ఉదాహరణమును గుర్తించండి [ ]
(A) సునీత మనసు వెన్నవలే మృదువైనది.
(B) యువనకాంత మెరుపుతీగయో అన్నట్లుగా నున్నది.
(C) మా తోటలో బంగారం పండింది.
(D) రాజు కువలయానందకరుడు.